ఆలయాల అభివృద్ధికి సహకరించాలి

- మహబూబ్‌నగర్ ఎంపీ అరుణ

వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అరుణమ్మ

ధన్వాడ, నవంబర్ 16 : హిందూధార్మిక కార్యక్రమాల ద్వారా ప్రతిఒక్కరూ దైవ భక్తి పెంచుకొని, ఆలయాల అభివృద్ధికి సహకరించాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కోరారు. శనివారం మండలంలోని గున్ముక్ల గ్రామంలో స్వయం భూ కడపరాయ స్వామి దేవాలయ ప్రాంగణంలో గ్రామానికి చెందిన గౌని శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.3.50లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన భక్తుల వసతి గృహాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు దేవాలయ అభివృద్ధిలో భాగంగా వసతి గృహం నిర్మించడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆమె విమర్శించారు. రైతు భరోసా ఇవ్వకుండా ఈ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సుధీర్‌కుమార్ రావు, ఉమేశ్‌కుమార్, గోవర్ధన్‌గౌడ్, రాంచంద్రయ్య, బలరాంరెడ్డి, ఆలయ కార్యనిర్వాహకులు నాగార్జున, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణయ్య, బాలయ్య గౌడ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సురేందర్, శివరాజ్ పాల్గొన్నారు.

పాలమూరు అభివృద్ధికి కృషి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్/మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 16 : మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 75 ఏండ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగ లేదని, తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు పరిశ్రమలు తీసుకువస్తే ఉపాధి, ఉద్యోగా అవకాశాలు పెరుగు తాయన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో జరుగు తున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన కలెక్టర్ విజ యేందిర బోయితో కలిసి జిల్లా అధికారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, బెనహార్, సిరాజ్ ఖాద్రి, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మైనింగ్ ఏడీ సంజీవ్‌కుమార్, డీఈ బస్వరాజ్ ఉన్నారు.

పార్ట్ టైం టీచర్లు, లెక్చరర్ల వేతనాలు చెల్లించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న పార్ట్ టైం టీచర్లు

నారాయణపేట టౌన్, నవంబర్ 16 : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్స్, లెక్చరర్లకు వేతనాలను వెంటనే చెల్లించాలని జిల్లా పార్ట్ టైం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. శనివారం సింగారం చౌరస్తా వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో పార్ట్ టైం టీచర్లు, లెక్చరర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు ఇవ్వక పోకడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. వీరితోపాటు శానిటరీ, స్వీపింగ్ ఉద్యోగులు కూడా తమకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని నిరసన తెలిపారు. అనంత రం పాఠశాల అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని, అంజప్ప, శ్రీనివాస్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Jadcherla Village కి చెందిన P. Gokari S/o P. Narsanna, aged 49 years, Occ: Agriculture R/o H.No.2-270/5, Indiranagar, Jadcherla Village& Mandal, Mahabubnagar Dist. **Applicant / Borrower,** Smt. Tappeta Nagamani D/o Late Tappeta Krishnaiah, W/o P. Gokari, aged 32 years, Occ: House hold, R/o H.No.2-270/5, Indiranagar, Jadcherla Village & Mandal, Mahabubangar Dist.**-Co-Applicant/Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేయున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of residential house No.25-2-270I5, total extent 120.00 Sq.yards, block No.2 situated within the limits of Jadcherla Village shivar of Jadcherla Mandal, Mahabubnagar Dist. **Bounded by: East:** House of Niranjan, **West:** House of Anjaneyulu, **North:** CC Road,**South:** House of Chennaiah.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mahabubnagar కి చెందిన Darpally Chennaiah S/o D. Pentaiah, aged 46 years, Occ: Business, R/o H.No.3-33, Boyapally, Mahabubnagar, **Applicant / Borrower,** Darpally Kalamma W/o Darpally Chennaiah, aged 45 years, Occ: Agriculture, R/o H.No.3-33, Boyapally, Mahabubnagar **-Co-Applicant/Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేయున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of residential house plot total extent 198.33 Sq.yards, (165.88 Sq.mts) ward No.17, block no.3 in Sy.No.426 situated within the limits of Boyapally, Mahabubnagar Municipality. **Bounded by: East:** 3ft. sheri, **West:** 15ft road, **North:** 30 ft. road,**South:** 12 ft road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది

నేను అనగా రామగిరి శ్రీనివాసులు తండ్రి శంకరయ్య 49 సం॥లు, వృత్తి ట్రైలర్, ఇంటి నం.9-87/ఉ, చండూరు గ్రామం & మండలం, నల్గొండ జిల్లా. నా యొక్క ప్లాట్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 14287/08, ప్లాట్ నెం.26, సర్వే నెం. 448/ఈ, తేది : 5-10-2024 నాడు నా యొక్క డాక్యుమెంట్‌ను కల్వకుర్తిలోని జిరాక్స్ సెంటర్‌లో జిరాక్స్ తీసుకున్నాను. మా ఊరికి వెళ్ళుచున్న సమయంలో ఒరిజినల్ డాక్యుమెంట్‌ను ఎక్కడో పడిపోయింది. నేను ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో నా ప్లాట్ డాక్యుమెంట్‌ను ఇవ్వగలరని కోరుచున్నాను.
Cell:8919914787

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లిఖితలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

గ్రూప్-3 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబర్ 16 : జిల్లాలో టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. శనివారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలో 4,024 మంది అభ్యర్థులతోపాటు 15మంది దివ్యాంగ అభ్యర్థులు పరీక్షలు సజావూగా రాసేందుకు 13 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షల్లో నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, 45 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, నలుగురు రూట్ ఆఫీసర్లు, 13 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను నియమించినట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమ యానికి చేరుకోవాలన్నారు. ఇటీవల దిగిన పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో అతికించిన హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్, ఐడెంటిఫికేషన్ ప్రూఫ్ వెంట తీసుకురావాలని, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష సమయానికి అభ్యర్థులు హాజరయ్యేం దుకు గానూ అన్ని రూట్లలో బస్సులు అదనంగా నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులతో సమావేశం నిర్వహించి వరి, పత్తి కొనుగోళ్లు, సమగ్ర ఇంటింటి సర్వేపై సమీక్షించారు. ఇప్పటి వరకు వరి కొను గోలు కేంద్రాల్లో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొను గోళ్లుచేశారో అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో సర్వే మందకొడిగా సాగుతుందని, వేగవంతం చేయాలని సూచించారు. సర్వే సమగ్ర వివరాల డేటా ఎంట్రీకి అవసరమైన ఆపరేటర్లను గుర్తించి డేటా ఎంట్రీ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బేన్ షాలం, ఆర్డీవో రాంచందర్, సివిల్ సప్లై మేనేజర్ దేవదాస్ పాల్గొన్నారు.

ప్రజావాణి రద్దు

నవంబర్ 17, 18 తేదీల్లో టీజీ పీఎస్సీ నిర్వహించే గ్రూప్-3 పరీక్ష ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ శనివారం ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు తమ వినతులు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు రావద్దని కోరారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

నారాయణపేట, నవంబర్ 16 : గ్రూప్ 3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని డీఎస్పీ లింగయ్య తెలిపారు. శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష కేంద్రం చుట్టూ 360 డిగ్రీల కోణంలో బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి పంపేటప్పుడు గేటు వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సమావేశంలో సీఐ శివశంకర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, కృష్ణదేవ్, నరేశ్, రమేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రత్యేక బస్సులు

నారాయణపేటరూరల్, నవంబర్ 16 : ఆదివారం, సోమవారం జరగనున్న గ్రూప్-3 పరీక్షలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చూసినట్లు డీఎం లావణ్య శనివారం ప్రకటనలో తెలిపారు. మక్తల్, కోస్గి, మరికల్ నుంచి నారాయణపేటకు ఉదయం 7 గంటలకు బయలుదేరి 8:30 గంటల వరకు పేటకు చేరేవిధంగా అలాగే పరీక్షలు ముగిసాక మక్తల్, మరికల్‌కు తిరిగి వెళ్లేందుకు సాయంత్రం 5:30 గంటలకు పేట నుంచి బస్సులు బయలు దేరు తాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

హెచ్‌సీ పట్టీలు తొడుగుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, నవంబర్ 16 : పదోన్నతి ఉత్సాహంతో పాటు బాధ్యతను పెంచుతుందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న రాములు హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొంది శనివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఎస్పీ ఆయనకు హెచ్‌సీ పట్టీలు తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహా ఉన్నారు.

కుటుంబ సర్వే తీరు పరిశీలన

బాలానగర్, నవంబర్ 16 : బాలానగర్ మండలంలో సమగ్ర కుటుంబ సర్వేను శనివారం అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్ పరిశీలించారు. గుండేడు గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే ను ఆయన పరిశీలించారు. ఆదివారం రాష్ట్ర బృందం సమగ్ర కుటుంబ సర్వే పనులను మహబూబ్‌నగర్ జిల్లాలో పరిశీలించనున్న నేపథ్యంలో ఆయన సర్వే పనులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించినట్లు తెలిపారు.

తప్పుల్లేకుండా సమాచారం సేకరించాలి

మాగనూర్/కృష్ణ, నవంబర్ 16 : కుటుంబసర్వేలో తప్పుల్లేకుండా సమాచారం సేకరించాలని మాగనూర్ ఎంపీడీవో రహ్మతుద్దీన్, కృష్ణ ఎంపీవో విజయలక్ష్మి ఎన్యుమరేటర్లకు సూచించారు. మాగనూర్, కృష్ణ మండలాల్లో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను శనివారం వారు పరిశీలించారు. 18వతేదీ లోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

కష్టపడి ఉన్నతలక్ష్యాలను చేరుకోవాలి

మక్తల్, నవంబర్ 16 : ఇష్టంతోపాటు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణగౌడ్ తెలిపారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్టియర్ విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టేం దుకే ఫ్రెషర్స్‌డే నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని గురువుల సూచనలతో ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు హరిశ్చంద్ర, రాజ్‌కుమార్, తిరుపతి, బాలరాజు, రాజేశ్వరి, సులోచన, లింగప్ప, లక్ష్మీకాంత్‌రెడ్డి, నందిని, నర్సోజి, కేశవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర కీలకం

మూసాపేట, నవంబర్ 16 : జరుగు తున్న అక్రమాలను అందరి ముందుకు తేస్తూ, ప్రజా సమస్యలను పాలకులు, ప్రభుత్వం దృష్టికి తీసుకోస్తూ సమాజాభివృద్ధిలో విలేకరులు కీలక పాత్ర పోషిస్తున్నారని బీఆర్ఎస్ యూత్ కమిటీ మండలాధ్యక్షుడు చంద్ర శేఖర్ అన్నారు. మూసాపేట మండలానికి చెందిన మొక్తదీర్‌బా బా కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ మంచం పట్టాడు. శనివారం జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్ర శేఖర్ స్థానిక మండల నాయకులు మొఖ్తదీర్ బాబాను పరామర్శించారు. అదేవిధంగా బాబాకు చంద్ర శేఖర్ రూ.5 వేలు, మండల ప్రచారకార్యదర్శి రవీందర్ గౌడ్ రూ.2వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శివరాములు, అబ్దుల్ జమీర్, కొండయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

ఊట్కూర్, నవంబర్ 16 : మండలంలోని పెద్దజట్రం జెడ్పీ హెచ్‌ఎస్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ విజార్డ్స్ సహకారంతో సమకూర్చిన మూత్రశాలలు, వాష్‌బేసిన్, డెస్క్ బేంచీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా శనివారం హెచ్ఎం గౌరమ్మ రోటరీ క్లబ్ ప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ శంకర్‌రెడ్డి, బుసిరెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరాజు, ఫణిమాలిని, జిల్లా విద్యాశాఖ మానిటరింగ్ అధికారి రాజేంద్రకుమార్, సెక్రోరియల్ అధికారి నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచులు విజయసింహారెడ్డి, కతలప్ప, సాయిలుగౌడ్ ఉన్నారు.

కుంటలో మునిగి వ్యక్తి మృతి

జడ్చర్ల, నవంబర్ 16 : మండలంలోని కొండేడు గ్రామానికి చెందిన రమేశ్(23) శనివారం గ్రామ సమీపంలోని కుంటలో పడి మునిగి మృతిచెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. రమేశ్‌కు సంబంధించిన షర్టు, ఇతర దుస్తులు, చెప్పులు కుంట కట్టపై ఉండటాన్ని గమనించిన గ్రామస్తులు చెరువులో గాలించగా రమేశ్ మృతదేహం లభించింది. మృతికి గల కారణాలు తెలియలేదు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 16: ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి కోరారు. శనివారం పట్టణంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని అలా పెట్టుకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ మల్లారెడ్డి లేబర్ చట్టాలపై వివరించారు.

19న మెగా జాబ్ మేళా

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 16: శ్రీ విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ కాలేజీలో ఈనెల 19న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ శనివారం ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్, శ్రీవి శ్వేశ్వరయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ సంయుక్తంగా నిర్వహించే ఈ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెచ్‌డీఎఫ్‌సీ, 3జీ హెచ్‌ఆర్ సర్వీసెస్, ముత్తూట్ ఫైనాన్స్, టైకాలర్ తదితర ఐటీ, నాన్ ఐటీ కంపెనీల్లో ఉద్యోగాల కోసం మంగళవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఈ మేళాకు బీటెక్, ఎంబీఏ పాస్/ఫెయిల్ అభ్యర్థులు, ఫ్రెషర్స్, డిగ్రీ కలిగి ఉన్న నిరుద్యోగులు అర్హులని పేర్కొన్నారు. విద్యార్హతలకు సంబంధించిన రెస్యూమో, బయోడేటా ఐదు జతల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని సూచించారు. ఇంటర్వ్యూ ద్వారా ఆఫర్ లెటర్లు ఇస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ మేళాకు సకాలంలో హాజరుకావాలని కోరారు. వివరాలకు 6302780381, 9963737748, 9391190049, 9161363897 సంప్రదించాలని పేర్కొన్నారు.

పీజీ కోర్సులో స్పాట్ అడ్మిషన్లు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 16 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లిలో ఉన్న ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో పీజీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మావతి శనివారం ప్రకటనలో తెలిపారు. 202 4-25 విద్యా సంవత్సరానికి సంబంధించి దరఖాస్తులు ఈనెల 20వ తేదీ వరకు గడువు ఉందని పేర్కొన్నారు. ఎంఏ ఇంగ్లీష్, తెలుగు, ఎంకాం, ఎంఎస్సీ, బాటనీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, మ్యాథమెటిక్స్ కోర్సుల్లో డిగ్రీ పాసైన విద్యార్థులు, కౌన్సెలింగ్‌కు హాజరు కాని అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్స్‌కు కళాశాలలో సంబంధిత విభాగం అధికారులను నిర్దేశిత గడువులోగా సంప్రదించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, నవంబర్ 16 : విదేశాలలో ఉన్నత చదువుల కోసం IELTS, GRE, TOEF L పరీక్షల కోసం తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారు మైనార్టీ విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రషీద్ శనివారం తెలిపారు. కోచింగ్ తీసుకోవాలనుకునే జిల్లాలోని మైనార్టీలు(ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సీ) తమ దరఖాస్తులను ఈనెల 30వ తేదీలోపు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్, జామియా నిజామియా కాంప్లెక్స్ 3వ అంతస్తు, అబిడ్స్‌లోని కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 040-23236112 నెంబర్ లేదా directormsccctel angana@gmail.com కు మెయిల్ చేయాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని మైనార్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాఫ్ట్‌స్కిల్స్‌పై ఒక్కరోజు శిక్షణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 16: పాలమూరు యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థులకు సాఫ్ట్‌స్కిల్స్‌పై శనివారం ఒక్క రోజు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రైనర్ రాజశ్రీ హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గోల్ సెట్టింగ్, సాఫ్ట్‌స్కిల్స్, రెజ్యూమ్, బిల్డింగ్, వ్యక్తిత్వ వికాసం, మాక్ గ్రూప్ డిస్కషన్, సమూహపజిల్ కార్యాచరణ, స్మార్ట్ కెరీర్‌లు తదితర అంశాలపై విశదీకరించారు. ఈ శిక్షణ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడంతో పాటు వారి వృత్తిపర మైన జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్లేస్ మెంట్ సెల్ అధికారి డాక్టర్ ఎస్ఎన్. అర్జున్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ నాగసుధ, డాక్టర్ జావీద్‌ఖాన్, డాక్టర్ అరుంధతిరెడ్డి పాల్గొన్నారు.

నేడు కాళికాదేవి ఉత్సవాలు

పాల మూరు, నవంబర్ 16 : జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ దేవినగర్‌లో ఆదివారం కాళికాదేవి వింశతి ఆలయంలో ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ తెలిపారు. అదేవిధంగా 2024 మార్చి, ఏప్రిల్ నెలలో ఉత్తీర్ణులైన నీలికల విద్యార్థులకు దాతలచే బహుమతులను అందజేయనన్నట్లు తెలిపారు.

అమల్లోకి ఒక్క నిమిషం నిబంధన

- నేటి నుంచి గ్రూప్-3 పరీక్షలు
- ఉదయం 9:30, మధ్యాహ్నం 2:30గంటలకు గేట్లు బంద్

ఎన్టీఆర్ కళాశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 16 : టీజీపీఎస్సీ ఈనెల 17, 18వ తేదీల్లో నిర్వహిస్తున్న గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్త